అన్యాయం

ఆపరేషన్ థియేటరు సినిమా సెట్టింగులా అందంగా వుంది. తుడి చిన అద్దంలా భుభ్రంగా వుంది. కల్లాకపటం తెలీని మనుషులా నీటుగా వుంది.

ఆ థియేటరు మధ్యలో కాళ్ళూ చేతులేని సెయిన్‌లెస్ స్టీలు బల్ల వుంది. ఆ బల్ల మనిషి పడుకోడానికి సరిపోతుంది. ఆ బల్ల పడుకుంటేనే బల్ల సెక్రసు చేసేటట్టుగా కావల్సిన ఏంగిల్లో తిరుగుతూంది. కావల్సిన ఏంగిల్లో పడుచుకుంటుంది.

ఆ పక్కనే అద్దాల బల్ల వుంది; ఆ బల్లకు నాలుగు కాళ్ళూ, నాలుగు చక్రాలు వున్నాయి. ఆ బల్లమీద తెల్లటి గుడ్డ పరిచివుంది. ఆ గుడ్డమీద కత్తులూ, బ్లేడులూ వున్నాయి, అవి జిగేజిగేమని మెరుస్తున్నాయి.

ఎమెర్జెన్సీ కొండయ్యను ట్రాలీచక్రాలమీద తీసుకు రాలేదు. మోసు కొని రాలేదా తీసుకురాలేదు. నడిపించి తీసుకు వచ్చేరు.

కొండయ్య ధ్యాసంతా ఎగ్గారే నిలుచుండి పోయేసు.

కొండయ్య మిత్రులందరూ వయసుతో, అరవై ఏళ్ళ ఒళ్ళుతో, తెల్లటి జుట్టుతో, నల్లటి ఒన్నుతో, గుబ గుబ ఒణుకుతో చేతులు కట్టుకొని నిలబడి ఏడ్చి నిలుచుండి పోయేసు.

అందరి కొడుకుల ఎగ్గారే ఉన్న ఆపరేషను చేయాల్సివుంది. కాని అదేదో పెద్ద ఆపరేషనుకొని, పెద్ద వయసుడి పోతున్నాడు కొండయ్య.

వయసొచ్చిన కొండయ్యను సిస్టరులూ బల్లమీదకు ఆహ్వానించేరు రావురావు.

రావురావు డాక్టరు.

ఆ డాక్టరే సర్జను. ఆ డాక్టరిదే ఆపరేషను థియేటరు. దానికి అనుకొని వున్న ఆసుపత్రంతా అతనిదే. పేషంట్లు యిచ్చే ఫీజులు అతనికే. కంపౌండరూ, నర్సులూ, పాకీవాళ్ళూ అంతా అతని దగ్గర పని చేస్తున్న వాళ్ళే !

డాక్టరు ఆహ్వానాన్ని తిరస్కరించలేక, తిరస్కరిస్తే రోగం కువర్రుగనక ఆ బిల్ల వగ్గర కెళ్ళేడు. వెళ్ళి ఆ బిల్లను చూసి శవపేటికను చూసినట్టుగా జడుసుకున్నాడు.

ఆ బిల్ల ఎంతమందికి ప్రాణాలు పోసిందో....? ఎంత మంది ప్రాణాలు తీసిందో....!

బిల్ల చుట్టూ డాక్టరూ, కంపౌండరూ, ఒక తెల్ల నర్సూ ఒక నల్ల నర్సూ వున్నారు. వాళ్ళ బట్టలు తెల్లగా వున్నాయి. వాళ్ళ మూతులకు తెల్లటి గుడ్డలున్నాయి. వాళ్ళ చేతులకు తెల్లటి గ్లౌజులున్నాయి.

"పడుకోండి" అంది తెల్లనర్సు

పడుకున్నాడు కొండయ్య.

"భయపడకండి" అంది నల్లనర్స.

భయపడుతున్నాడు కొండయ్య

అతని శరీరంలో ఆపరేషను చేయాల్సిన భాగంమీదకు, చక్రాల మీద పోజుగా నించున్న లైటుని తీసుకొచ్చి ఫోకస్ చేశాడు కంపౌండరు. ఆ లైటు ఎటుబడితే అటు తిరగ్గలదు. దాని డయామీటరు అరగజమన్నర వుంటుంది.

నల్లనర్సు అతని నల్లటి కాళ్ళమీదున్న ఆ ఒక్క తెల్లమచ్చనీ విప్పేసింది.

కొండయ్యకు చచ్చినంత సిగ్గేసింది. థియేటరు చీకటిగా వుంటే సిగ్గు తగ్గుతుండేమోనని కళ్ళు రెండూ చేతుల్తో మూసేసుకున్నాడు.

కంపౌండరు ఆ రెండు చేతుల్ని కళ్ళ మీంచి తీసేసి గుండెల మీద వేసేడు.

ఎవరి గుండెలమీదో కాదు—కొండయ్య గుండెలమీదే !

కొండయ్య గుండె అదురుకి, గుండె మీదున్న కొండయ్య చేతులు వెదురుపుల్లలు.

అతని చేతులు మీద తెల్లటి గుడ్డ కప్పిండి నల్లనయ్య.

"నీకేమైనా వళగా వున్నాయి, ఏమైనా చెప్పాలనిపించిన నోటితో చెప్పు. కాని చేయిస్తే చెప్పకు. చేతులు గుండెమించి తీయకు. పొరపాటు నువ్వు కేపకు. జాగ్రత్తగా వుండాలి. అర్థమయిందా ?"— అన్నాడు డాక్టరు.

కాని 'ఏ క్షణంలోనన్నా చేతులు పొజిషన్ నుంచి తీసేస్తానేమో, గాలిల్లో లేపేస్తానేమో' అని భయపడుతున్నాడు కొండయ్య.

జరిగే ఆపరేషన్ కనిపించకుండా కొండయ్య మీదుగా చిన్న తెర ఏర్పాటు చేశాడు కంపౌండరు. కొండయ్య కళ్ళు తెరిచి చూశాడు. డాక్టరు తలకాయ, తెల్లనర్సు జుట్టుముడి తప్ప మరేం కనిపించలేదు. కళ్ళు మూసేశాడు. మళ్ళీ కళ్లు తెరవడం ఆపరేషనంతా అయిపోయాకే- అని నిశ్చయించుకున్నాడు.

"ఇప్పుడు లోకల్ ఇంజక్షన్ నెమ్మదిగా ఇస్తాను. కంగారు పడకండి" అన్నాడు డాక్టరు

ఇంజక్షన్ ఇస్తుంటే కొండయ్య ఎంత కంగారు పడలేదుగాని.... ఎముకల్నొదిలి వేస్తుం !

"నీ పేరు కొండయ్య కదూ :"-అతని పేరు కొండయ్యని తెలిసే అడిగాడు డాక్టరు రామారావు.

"అవునండి"

"ఏం పని చేస్తుంటావు ?"

"నా పనేటా ? మూడండీ ! మీరు దాకేట్లు. మనుషుల్ని కోస్తారు. కోసి మరామత్తు సేత్తారు. సేసి కోసిన శరీరాన్ని కుట్టేసి అతికించేత్తారు దానా అంతేనండి. మీలాగే కోసేత్తాను, అతికించేత్తాను. ఏటి ? మనుషుల్ని కాదంటి--బ్రతుకుని, పైపుల్నైనా"—అని అందామనుకొని అనలేక 'పెద్దరునండి' అన్నాడు.

"పెద్దరు వన్నమాట. బాగుంది--మీరు కొండయ్యా ! మీ కంపె

నీలో మెడికల్ ఫెసిలిటీసు--అంటే వైద్య సదుపాయాలు బాగుంటాయి కదూ ?"

"బాగుంటాయండి....కాని డాక్టు బాబూ అది మూనాళ్ళ ముచ్చట మాత్రవేనండి."

"అదేం;"

"అదేనండి వచ్చేనెల కానించి పెధవ 'ఇయ్యస్సయిఖ్' ఆస్పత్రే మాకు గతండి."

ఇ. యస్. ఐ. (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్) పారిశ్రామిక ఉద్యోగుల సౌకర్యార్థం ఉద్దేశించబడిన చట్టబద్ధమైన సాంఘిక భద్రతా పథకమని ఇ.యస్ ఐ. క్రియేటర్ డైరెక్టరు డైరెక్టుగా హైదరాబాదు నుంచి కొండయ్య దగ్గరకొచ్చి సెప్పజెప్పినా 'నా నమ్మకం' అని ముఖం మీదే అనేస్తాము కొండయ్య.

"అయితే కొండయ్యా! ఇ. యస్. ఐ. ఆస్పత్రి మంచిది కాదా!"

'ఏటీ డాక్టూ! తెల్సి అమిగుతూండా ? తెలవక అడుగుతూండా?' ....బుర్ర గోక్కుంటామనిపించింది కొండయ్యకి. కాని చేతులు కదపగూడదుగా!

"అడేటండీ అలాగంటాము. ఇంతవర్కూ మా కిష్టమొచ్చిన డాక్టు కాడ నచ్చినట్టుగా ట్రీట్ మెంటు తీసుకుంటున్నావండీ. మా డాక్టు పెదపుగారు కూడా మారాజంతే. ఆ బాబుకి చేతులెత్తి మొక్కాలి. ఆ బాబు రోగమొచ్చి నోళ్ళందర్నీ ఎంచక్కా సూస్తాడు. ఆ బాబుకి సేత గాకపోతే ఫెసలిటీలు ఏదో అంటాడు. సూసేరా....అదే మిలాంటోళ్ళ కాడికి పంపుతాడు. సూడండి తమరు నా యాక్సిసన్‌కి రెండొందలవుతాదన్నారు, నాను సరేనన్నాను. మీరు మూడొందలవుతాదన్నా నాను సరే నంటాను. ఎంచక్కెక్కికాండి. తవరు డబ్బు ముట్టినట్టు రసీదు ఇచ్చేత్తారు కదేటి! ఆ రసీదు మావ్వు కంపెనీకి సూపిస్తే మావ్వు రోగానికి ఖర్చు పెట్టిన డబ్బంతా--ఎంతయినా--ఇచ్చేత్తారండి కంపెనీ. అంటే ఏటన్న మాటా మంచి ట్రీట్ మెంటొకినాది. ఖర్చెట్టిన డబ్బొచ్చీసినాది కదండీ.... డాక్టు బాబూ మిక్కిలంతా తెలవదంటే నాన్నమ్మనండి."

డాక్టరు పైకి నవ్వేరు గాబట్టి కొండయ్యకి డాక్టరు నవ్వు వినిపించింది.

నర్సులు నవ్వినవేమీ గాబట్టి కొండయ్యకి వాళ్ళ నవ్వులు వినిపించలేదు.

డాక్టరు బాబుగారి ముఖం సూత్తేనే మాటాడ్డానికి బయ్యవేసింది.—అలాంటిది నాతో డాక్టరు, డాక్టరుతో నేను ఎన్నాళ్ళోఎరుగున్న మనుషులాగ మాటాడేసుకుంటున్నామేటి? ఇపుడు నాకంత బయ్యం వేయడం లేదేటి?....అసలంటుకనేవో, డాక్టరు బాబొ నన్ను మాటల్లో పెట్టొంటు, ...అరె తస్సదియ్య అంటుకే ఆళ్ళని డాక్టర్లన్నారు మరి.

"అవంతా నాకొద్దిగా తెల్సనుకో. కాని యీ. యస్. ఐ. మంచిది కాని మాత్రం తెలీదు" అన్నాడు డాక్టరు.

"అదేం ఈయస్సయ్యండి దరిద్రం. దాని మీద మన దరమాసుపత్రి నయం.

"ఆహా!"

"అవునండి. దాని సంగతి నాకు బాగెరికే. నాకు ఇంతకు ముందు చేసేనిన ప్రయివేటు కంపెనీలో యీయస్సయ్యి ఆసుపత్రంటేదో మాబాగా ఆసుపత్రివండి. అక్కడ ఎలాంటి జబ్బుకైనా రంగునీళ్ళు, ఏటికే మాత్రలూ ఇండి. అదీనీ ఆటికోసం డూటీకి సెలవెట్టి పొద్దల్లా లైనులో నిలబడి టిగాపులు కాయాల. పగోడికైనా వద్దండి ఆ వెధవాసుపత్రి.'

"ఛఛ! మరీ అంత ఘోరంగా ఉంటాదటయ్యా బాబూ."

"పరేటండి ఆ రంగునీళ్ళు ఆ మాత్రలు మింగి జబ్బు మీద జబ్బు తెచ్చుకోడవేనండి. ఈ భాగ్యానికే మా జీతంలో నూటికి నాల్రూపాయలు చొప్పున కోసేత్తారండి. అంటే నాకాడ పదిరూపాయలాకోసేత్తారన్నమాట: (తపరు నన్ను కోసేత్తున్నారు) గోరవేం కదండీ."

"ఘోరవేం మరి."

"డాక్టు బాబూ! ఇంటులోన మరో పెద్ద లిటిగేషనుందండి."

"లిటిగేషనా!"

"అవునండి. ఇదొందలు జీతం తెచ్చుకుంటునోన్నికూ, ఆఫీసర్లూ

యాయస్సయ్యా ఆసుపత్రి కెళ్ళనక్కర్లేదటండి. ఆళ్ళు మామూలుగానే తవడ లాంటోళ్ళ కాడకొచ్చి మంచి వయిజ్జం తీసుకొవచ్చటండి. సూడండి తేడా? ఆఫీసర్లే మనుషులు, మావు మనుషులుం కాము. కూలాడికోనేయం. ఆఫీసర్కోనేయం, చిన్న జీతగాడికోనేయం. పెద్ద జీతగాడికోనేయం. అసలాళ్ళు మా మీద ఏటండి ఎక్కవ పొడిచేసేది? డిజయిను ఇంజినీరు బాబు ఏటో నాలుగు బుక్కులు ముందుని పడేసుకొని డిజయిను సేసేసి డ్రాయింగులు గీయించీసి మా ప్రొడక్సను డిపార్టుమెంటు మీద కిసిరేత్తాడు. ఆటిని మా ఫోరుమేను అందుకొని మాకాడ కొట్టుకొని పాతాడు. ఆ డ్రాయింగుల్లో నున్నట్టు సేసేయమంతాడు. సేసేయమని పూర్తిగా సెప్పకుండానే అటు మరెక్కడికో పరుగులెత్తాడు. అదేటో గానండి డాట్రు బాబు మా ఫోరుమేను డూటీలో నున్నంతసేపూ అలా కొంపలు మునిగిపోతున్నట్టు ఒకటే పరుగులెడ్తుంటాడండి. ఇక ఆ పడేసిన డ్రాయింగులు మా కర్తవ్యం కావండి. అసలాళ్ళకి అర్థవై(తే కదేటి నాలుగ్గజాలు పొడవు, రెండంగుళాల దయామీటరున్న పైపు మడ్డిలా పేటు పెట్టి వెల్డింగు చేసేయాలట! ఎలా సేత్తావండి చెప్పండి. పైపు కన్నం పెద్దది కాదు. పైపు సయిజు చిన్నది కాదు. అలాటప్పుడు వెల్డింగు ఎలా వీలవుద్దో చెప్పండి. మాకేవైనా మాయలూ మంత్రాలొచ్చినుకుంటున్నారేటో ఆఫీసరు బాబులు, ఇలా ఒకటే కాదండి. ప్రతీదీనూ అన్ని ఎందుకూ పనికిరాని డ్రాయింగులూనూ, పనికిరాని సూప్రవయిజింగులునూ. గమ్మత్తు సూడండి డాట్రుగారూ, ఆకరికి మావే సెప్తావంటే పేటుని వెల్డు చేయాలంటే పైపుని కోయాలనో, అదనో, ఇదనో."

"భలేవాడివయ్యా కొండయ్యా" - నవ్వేరు రామారావు.

రామారావు నవ్వేటప్పుడు కూడా రామారావు చేతిలోని కత్తులు కదుల్తునే వున్నాయి.

"ఇంతకీ అసలు విషయం వదిలేశావు. అది చెప్పు మరి"

"ఏటి చెప్పాలండి మా కుక్కపాట్లు! సూడండి ఆఫీసర్లకి మాకు దజ్జాలో, జీతంలో తేడా వుందొచ్చుగానండీ కళ్ళు, కాళ్లు ఆళ్ళకున్నట్టే మాకూ వుంటాయి. బతుకుమీద ఆశ ఆళ్ళకున్నట్టే మాకూ వుంటాది

ఆళ్ళ ఒక్కొక్కరు ఎప్పుడన్నపుడు ఒక్కొక్కరు ఎప్పుడుంటాడు. ఆళ్ళకొచ్చే రోగాలు మాకొచ్చే రోగాలూ ఒకేలాగుంటాయి. కాని వయిజ్జం ఆళ్ళకోలాగుండాల. మాకోలా గుండాల ! ఆళ్ళకి ఖరీదైన వయిజ్జెం. మాకు దిక్కుమాలిన వయిజ్జెం. అవటంటే నేయం ?"

"న్యాయంకాదు"

"మాకు నేయం చూసేవాళ్ళు ఒవులున్నారు చెప్పండి"

"ఎవల్తోని ? సూడండి డాక్టు బాబూ. మేం సమవుకోనేము. మాకు ఒళ్లొంచి నెడప్లు కక్కుడం తెల్సు. మాకు గొడ్డులా బాధలు పడ్డం తెల్సు. కాని ఆ బాధల్నించి తప్పుకోడం మాకు తెల్దు. అందుకే ఎవడో సనూకునొన్నిన్ని అనీన తెల్సునొన్నిన్ని 'మా కనేన్నెయం జరిగేటప్పుడు ఆసుకోరా కొడకా' అని మాపు నిలబెడ్తాం. నీపే మాకు పెసిడెంటువీ, దేవుడివీ అంటాం"

"అంటే యూనియన్ లీడరేనా ?"

"అవునంటే"

"అయితే ఈ విషయంలో అతనేవంటాడు ?"

"ఆడేటుంటాడండి. ఆడొక బిత్తులమారి లంజకొడకు - ఛమించండి డాక్టుబాబూ నాకాపేశవంవస్తే నోరు తినగెల్దు"

"ఫర్లేదు చెప్పు చెప్పు ఆ 'లంజకొడకు' నక్కబిత్తులు"

డాక్టరు కూడా లంజకొడకు అనడం కొండయ్యకు ముచ్చటేసింది.

"ప్రెసిడెంటుగాడిది పూరు ఇక్కడకాదు. యుజ్జోగం మా కంపెనిలో కాదు"

"మరి !"

"ఇసాపిమరి. ఆడికోపూరూ, యుజ్జోగం అంటూ ఏవీలేవండి. ఇలాగే మన ఆంధ్రదేశంలో రెండు మూడు కంపెనీల్లో పెసిడెంటు గిరి పెలగబెట్టినాడండి ఆడు మొట్టమొదట కమూనిస్టుట. ఆ యెనక నాలుగు పార్టీలు మారినాలుగు పేడలు కట్టేడట. ఇప్పుడు ఇందిరమ్మ కాంగిరేసు పెరంగా వున్నాది గాబట్టి ఇపుడాడి పారిటీ ఇందిరమ్మ కాంగిరేసు ! .... బ్రహ్మనాయుడూ ! ఆడి పుబ్బరోలు మొహం సూడగానే తెలుస్తా

దండి ఆడు మాయదారి లంజకొడుకని. నాలుగు కంపెనీల్లో అనుభవం' మాయా పున్నాయిగదాన్జెప్పి మావుంపెసిడెంటుగా ఎట్టుకుంటే ఆ లంజ కొడుకు ఆ అనుభవాలు, మాయలూ మామీద గుమ్మరిత్తాన్నాడండి...."

డాక్టరు నవ్వేడు

"....సూడండి డాట్రుబాబూ ! యూనియను తల్సుకోవాలేగాని— తల్సుకుంటే యీ యస్సయ్యేటి, మేనేజిమెంటు సేసే అన్నాయాలేటీ — ఏదీ మమ్మల్నేటీ సేయలేవు. యూనియను పేరు సెబితే మా మీద ఈగలు. దోవలు కూడా వాల్లేవు. ఎన్నో కంపెనీల్లో ఆ కంపెనీ యూనియన్ను యీయస్సయ్యి వద్దని పోరాడి నెగ్గేయండి. కొన్ని యూనియన్ను సమ్మె చేస్తే, మరి కొన్ని యూనియన్ను కోర్టులెక్కి 'స్టే'లు మీద 'స్టే'లు తెచ్చి ఆఖరికి నెగ్గేయండి. అయితే మీరెందుకు సమ్మె చేయగూడదూ ? లేకపోతే కోర్టుకెక్కి ఎందుకు సాధించగూడదంటారు ? నాకెరిక : కాని డాట్రుబాబూ ! మా కంపెనీ ఓక ముదనష్టపు కంపెనీ. దాని మానీజుమెంటు ఓ నెంబరు వన్న దొంగల మూటా : ఆ దొంగల మూటాకి మా యూనియను వంతపాట !"

"దొంగల మూటా వంతపాటా .... ఏనిటయ్యా పాట ? నాకర్థం కావడంలేదు"—అన్నాడు నవ్వుతూ డాక్టరు.

"మీకరదం కాదండి మీకరదం కావాలంటే జరిగిన దాగోతం సెప్పాలండి"

"చెప్పు, చెప్పు....ఏదో పెద్ద కథేలాగుంది"

కొండయ్యకి ఏదో ఆపరేషను చేస్తున్నట్టు తెల్సుగాబట్టి ఏదో చేస్తున్నట్లు వుందిగాని అతనికి బాధా, భయం అనిపించడంలేదు. అయినా కళ్ళు తెరవలేదు. కళ్ళు తెరవదల్చుకోలేదు.

"సూడండీ ! ఆ మద్దెన ఏ గోడలమీద సూసినా, ఏ కొట్లమీద సూసినా 'కార్మికుల్ని గాడిదలన్న మానేజింగు డవిరెక్టరు హరహారన్ పనించాల ! చెప్పుపణ చెప్పుకోవాల' అని ఇంతేసి అచ్చరాలు (చేతులెత్తి చూపించబోతుంటే కంపౌండరు హెచ్చరించేడు) తవరు సూశ్నేదా ?"

"అవునాను. చూసేను. దాని గురించి మీరు సమ్మె చేసేరుగనూ ! ఆ సమ్మె ఏమయ్యిందీ ? మీకిష్టానికి క్షమాణప చెప్పుకొనాల్సిదా ?"

"అయితే తమిరపకి ఆ సమ్మె గురించి బొత్తిగా ఏవీ తెల్దన్న మాట ! యం. కి. గాడు (మేనేజింగు డైరెక్టరు) ఆదెక్కడికి చెప్పమాపణ కెళ్ళుండాడంటి. ఇదాటాటిలో ఆడితల తెలగా పండిపోయి మనుకు పెరిగిపోనాడంటి"

"ఇంతకీ యం. కి. మిమ్మల్ని గాడిద లెందుకన్నాడు ?"

"ఏ బాంబాయతు అనగలడండి మమ్మల్ని గాడిదలని !"

"మరి ?"

"ఇనండి మరి ! ఇదంతా రాజకీయాల బాగోతవండి. యమ్మెడీకి ఏవీ పట్టనట్టీపరు రాసుకోకి బొత్తిగా పడవండి. ఎంయిటు పడదంతే ఆడూ దొంగే ! ఈడూ దొంగే ! ....సూడండి ఇంగిలీసు సినిమాల్లోను..."

"ఇంగ్లీషు సినిమాలు చూస్తావేంటి ?"

"నాకు తెలుగు సినిమాలంటే మా గొప్ప తలనొప్పండి. ఇంకా ఇండీ అంటే పరమ బోరండి....అంసేత ఒక్క ఇంగిలీసు సినిమాతో మాత్రాసుండి నాకు సోపియాలారనన్నా, గెగరీపెకుక్కా అన్నా పెద్ద ఇష్టం పంటి—ఇవేలా ఓగేయండి. సూడండి ఈమద్దె నొచ్చిన ఇంగిలీసు సినిమాలోను నలుగెమిగురు కలిసి డబ్బునో, బంగారానో ఎదొంగలించి పారిపోతా అవేంతా ఒక్కడే కొట్టేద్దామని ఆళ్ళోను ఆళ్ళు కొట్టుకుపోంటారు. అవాడి కిమిలాపేసుండి ఆళ్ళిద్దర్నీను. అంసేత యమ్మెడీని ఎలాగైనా పెట్టిపోవాల్సిన్ని రామన్నగాడు మా యూనియన్ పెసిడెంటుని వాడు బాన్నెడతి....ఆయనపేరు లంచం గూడా ఇచ్చేడటండి. ఆణ్ణి గదిలోపల్తే మీరో ఆయనపేరు లంచం ఇస్తానన్నాడటండి లంచగొండి లంజకొడుకు"

"ఏంటీ ? రామన్ లంచగొండా !"

"అయ్యో ! మీకు తెల్దేటండి. ఆయ లంచం గుంటడంలో నెంబరు వన్ను....మా కంపెనీలో సగంమందికి పైగా ఆడికి లంచంగట్ట యుజ్జోగాలు తెమ్మిచ్చుకునోన్నిచ్చినండి. ఇంతనెచ్చేక మీకాడ దాసరికవేంమకండీ

నాను కూడా ఆ పట్టి బుర్ర లంజకొడక్కి లంచం గట్టడానే పనవ్వలేదండి. లంచం కడ్తేగాని దాని యజ్ఞోగానికి లంచం గట్టకి ఏం చేస్తావంటి.... ఇంతకీ అసలు సంగతి ఒగ్గేస్తాం. ఎంతదాక సెప్పానండి ?"

"రామన్ లంచం తినిపించి పి ప్రెసిడెంటుని బుట్టలో వేసుకున్నాడని"

"ఆఁ బుట్టలో వేసుకున్నాడని సెప్పాను గదండీ.... ఈ సంగతంతా పచ్చీలం మాకు తెల్దండి. ఇక పెసిడెంటు లంజకొడకు ఆంబోతులా మాపిద పడ్డాడండి. ఏవో పది డిమాండ్లు అని జెప్పి- అవి మేనేజుమెంటు ఇవ్వకపోతే సమ్మె సేద్దామని తలొక్కాడ ఐదేసి రూపాయలు వసూలు సేసేడండి. వసూలు సేసిన సొమ్ము పదిలుకాదు, వందలు కాదు. వేలండీ వేలు! పదివేలు!.... ఇక అటు జూస్తే ఆ పది డిమాండ్లలోనూ సచ్చి గింజుకున్నా ఒక్కటీ కూడా ఇవ్వనన్నేసిందండి మొండి మేనీజుమెంటు. దాంతో పెసిడెంటుగాడు మాకు క్విరెక్కించేడండి. మేనేజుమెంటుమీద కసి, సమ్మె మీద సదా కల్గించేసాడండి ... వాట్లు బాబూ! సమ్మె సేసేదాక కాళ్ళు నిలబడేవి కావనుకోండి.... ఇలా గుండగా.... పడన్‌గా మాపిమాండు మారిపోయిందండి."

"అదేఁటి?"

"ఇనండి మరి. ఓరోజు పేటయ్యిందంటే.... ఒక వర్కరు యమ్మెడీ కారు కడ్డంగా వచ్చేడటండీ. ఆ అడ్డం వచ్చిన వర్కర్ని యమ్మెడీ కళ్ళు కనబడవురా గాడిదా, అనన్నాడటండి. పక్కనేవున్న మనో వర్కరు అదేటిసార్, అలాగంటారంటే 'అవున్నా అంటాను, మీరంతా గాడిదలంటాను, పేటి సేత్తార్రా గాడిదకొడకా' అని అన్నాడట: ఈ సంగతి కంపెనీ, కంపెనీ అంతా పెసిడెంటుగాడి పాపంలా పొక్కిపోనాదండి.

"అలాగా"

"అవునండి, అప్పటికే మేనేజుమెంటు మీద కసిగా, కోపంగా వుడికిపోతున్నవేమో — దాంతో మాకు అరికాలి మంటలు నెత్తికెక్కేయండి. వర్కర్లంతా నాగుల్లా బుసలు కొట్టేరండి. నిప్పులవ్వుల్లా యసరుసలాడిపోనారంటి. ఆరోజు ఒప్పులుపీ పనిసేయడం మానేసి పైకొచ్చేసి

నవంది. మాఆదివారంనాడు జనరలుబాడీ మీటింగు ఎట్టి యమ్మిగాడు తలుగోడ్డు ఆడిపలన్నందుకు చెల్కమాపణ సెప్పుకోవాలని, అన్నిపీట ఆడుందా సమ్మె సేయాలని— మాసేత చప్పట్లు కొట్టించి హుషారు సిక్కిరు సేసిన్నాడంది పెసిడెంటు లంజకొడకు. గమ్మె ప్రకటన వాయి! యమ్మడీ ఒవుర్ని గాడిదలన్నాదీ మాకు ఇంత పెకిన తెల్సు తెల్సుకుందారన్న అయిడియా కూడ అప్పుడు మాకు లేకపోయె.... ఏటంటేనండీ మాకు అపిమానాలు, ఆవేసాలూ వుంటాయే వాటి ఆలోసించడం, అడుగు ఎనక్కెయ్యడం మాకు తెల్దు. ఆణ్ణి సంపే వాడంటే సంపేయడవే! లేదు లేదు, ఆణ్ణి పూజిద్దావంటే ఆకాశానికెత్తే వుడవే; అదంతి మా తంతు.... అంటికే గదండీ కల్లాకపటం తెలీని మమ్మల్ని తోలు బొమ్మల్నిసేసి నాయకులన్నోళ్ళు ఆళ్ళ సొద్దాలకి వరిపేత్తున్నారు."

"ఆ మాట నిజవే"

"ఆ! మావు సమ్మె మొదలెట్టినావని సెప్పేను గదండీ! పర్మనెంటవంతా నూటికి నూరిపాళ్ళు డూటీకెళ్ళడం మానేశావండి. ఆదోళ్ళు సమ్మెలో మారేదుగానండీ తక్కినోళ్ళంతా ఒక మాట మీద– ఒక తాటి మీద నిలబడ్డావండి."

"మీ కంపెనీలో ఆడపిల్లలు ఉన్నారేవిటయ్యా!"

"అయ్యోదాబోయ్! ఆళ్ళు లేకపోడవేటండి. ఆళ్లలేకుండా ఏ కంపెనీచ్చంది సెప్పండి? మా కంపెనీలో కనీసం ముప్పయిమంది వుంటారండి. అంతా వయసుతో పిటపిటలాడుతున్న ఆడపిల్లలేనండి. అంతా అప్పుడే పెళ్ళయినోళ్ళూ, ఇంకా పెళ్ళి కావల్సినోళ్ళూనండి! పెళ్ళి కానిపోళ్ళే దోల్డి మందున్నారండి!"

"అబ్బ! అంతమంది ఉద్యోగాలు చేస్తున్నారన్నమాట!

"సేయకపోతే ఏటి సేత్తారు సెప్పండి? ఆడపిల్లలు ఏ మొగుడో, పల్లురో చాపుపోక వుద్యోగాలు సేతున్నారేమోగాని తక్కినోళ్ళంతా ఇంటిలో సరిగా గడపకే వుద్యోగాలు సేత్తున్నారంట. లేకుంటే ఏ ఆమ్మో,

కాబు ఆడపిల్లల్ని ఇంట్లోంచి ఎందుకు పైకి రానిత్తారు?.... నన్నడిగితే శాసీయుగూడదంటానండి."

"అదేంటయ్యా అలాగంటావు ఈ కాలంలో కూడా."

"ఏ కాలంలో కానివ్వండి మగాడి ఇనప్పాదాల కింద పువ్వులా పిప్పయి పోవలసిందేనండి ఆడది ఆఁ!"

"ఏమిటోయ్— కవిత్వం చెబుతున్నావ్?"

"నా బోటి ముండా కొడక్కి కవిత్వాలేటిగాని- నాను సెప్పింది అచ్చిరాలా నిజవండి. అలా కాపోతే ఏ ఆడపిల్లకి భద్రత వుంది సెప్పండి మా కంపెనీలో? ఆకరికి అరవయ్యేళ్ళ ముసలిదొక్కి ఆఫీసరు లంజా కొడుకిలిక్కూడా యుజ్జోగానికొచ్చే పరాయి ఆడది పటికబెల్లంలా కనిపిస్తాదండి. ఆ లంజ కొడుకులిక్కి అంతేసి కూసుర్తున్నారనీ- ఆళ్ళు కూడా తన కూతుళ్ళంటోళ్ళేనని గేనం ఎండుపుండదోనండి! మా కంపెనీలో ఆడపిల్లలు యుజ్జోగానికి రావడం ఎలాంటిదంటే- పెద్దపెద్ద మొసళ్ళున్న చెరువ్లోకి తానానికి ఎల్లడం లాంటిదండి.... డాక్టరుబాబూ! సర్కసోళ్ళని రెండు పేతులోనే బోల్డు బింకులిన్న ఆడించే సేటట్టు మాటమాటకీ ఆడపిల్లల్ని డిపార్టుమెంటులు మార్సేత్తుంటారండి. ఎందుకు మార్సేత్తుం టాడనేది రకరకాల రుచుల కోసవేనని తవరుకి ఏరే సెప్పక్కర్లేదసు కుంటానండి. ఇక ముండల కంపినీలో ఆడగుంటల్కి మా కింపినీలో ఆడగుంటల్కి ఇంక తేడా ఏటి సెప్పండి!.... ఇంతకీ ఏటంటే ఆ బొమ్మలు సమ్మెలో తల దూర్చలేదండి. పోని అలు తలదూర్తుద్దారను కున్నా ఆ లంజకొడుకులు దూరనిత్తారేటి? తిన్నగ అమ్మాయిల ఇళ్ళకి జీపుల్ని, రిజరు పోలీసుల్ని పంపి మరి కంపినీకి రప్పించుకోడం!.... సెప్మా!.... ఆకరికి గమ్మత్తేటంటే డాక్టరు బాబూ! ఆడగుంటల్ని ఏం 'వస' తినిపించాపోగాని లంజకొడుకులూ— ఆళ్ళంతా మేనీజుమెంటుకే వంతపాట. ఇదిన్నారుగాదు— మావుడు నిజంగే గాడిదలపనోరంటి ఆడ గుంటలు. సూడండి ఎలాగుందో!"

"భలేగుందే."

[illegible]? నువ్వెళ్ళి గాడిదలనడవాఁ!"- అనిపించింది [illegible].

[illegible] ఆపరేషను థియేటర్లో వున్నట్టులేదు. ఇంట్లో మంచం [illegible] తెరవకుండానే పక్కనున్న పెళ్ళంతో ముచ్చటిస్తు [illegible].

"ఏదో చెప్తావుగాని కొండయ్యా, అసలు విషయం- సమ్మె [illegible]లో చెప్పేవుగాదు."

"అవునండీ. అస్సల సంగతే ఒగ్గేసినాం. మావుఁ సమ్మె సేత్తు [illegible] అని సెప్పేను గదండీ.... ఇక ఇనంసి.... సమ్మె వారం రోజులు [illegible].... ఈలోగా యమ్మడీగాడు 'నేను గాడిదలన్నేము మొర్రో' [illegible] కొట్టుకున్నాడు. కంపినీవోళ్ళు నా కొడుకుల్లాంటోళ్ళు, ఆళ్ళ [illegible] నన్నాడు. అనని దానికి ఎంయకు చెల్లమాపణ సెప్పా [illegible]. చెల్లమాపణ సెపనుకాక సెప్పనూ అన్నాడు. ఆకరికి [illegible] పోనాదండీ.... సూడండీ! ఒవులు కుండేవన్నె ఆళ్ళ [illegible] ఆయ్ యమ్మడీ అన్నాక ఆడికి బోల్డుదన్నుండత పోద్దా! [illegible] అక్కణ్నించి పనీ, పాటులేని మంత్రి ఒకడొచ్చేడండి. వచ్చి [illegible] 'కాపుఫా' సేస్నేడండి. సమ్మె సదనుబ్రేకు వేసినట్టు సదనుగా [illegible]. ఎందుకాగి పోనాది తెల్సాండి?"

"ఎందుకు?"

"ఇనండి మరి. మా పెసిడెంటు ఎదవ యమ్మడీ ఎదవ కాడ కూడా [illegible] లిన్నాట్టండి. ఎందుకు తిండండి ఎదవ లంజకొడుకు! యమ్మడీని, [illegible] పిల్లల్ని సేసి - ఆళ్ళ రొట్టి ముక్కల మీద పెడుగుడు ఆడేసా [illegible] లంజకొడుకు.... అప్పుడు మాతోటి ఏమున్నాడెరికాండి 'పన [illegible] పిల్లి డాక ఎల్లింది. ఢిల్లీ మంత్రి సంగతంతా అరవం సేసుకుండు [illegible] సంగతి తప్పక అంతు సూత్తానన్నాడు. వారం రోజులు [illegible] గజ గజ లాడించి నావు. కొమ్మలు తిరిగినోన్ని అలా గజ గజ లాడించేయడవు, వుచ్చ కారిపించేయడం సిన్న ఇసయ [illegible]. ఇక మీదట ఆడుగాని, మరెవడుగాని నోరు పారేసుకోలేదు.

మీ అండదండల వల్లే సమ్మె ఇజియం సాధించింది. ఇజియం సాధించేం గనకే వారం రోజుల్లో జీతం కంపెనీ ఇచ్చేస్తుందన్నాడంటి డాట్రుబాబూ: ....జీతం ఇచ్చేయడవంటే ఏటెరుకాండీ: మా'ఎర్ను లీవు'ని కోసుకోని: ....అదండి ఆ లంజకొడుకు సాధించిన ఘనకారియం: మావ్ం ఇంకా గొడవెడ్తే ఏటన్నాడెరికాండి.... నెల్రోజుల్లో యమ్మడీ కంపెనీనుండి ఎల్లిపోతాడు. ఆడెళ్ళకపోతే నా వెళ్ళిపోతానన్నాడు. సప్పట్లు: ఏదీ నెలయ్యే ఆవెల్లల్లయ్యింది. ఆడూ ఎళ్ళేయ. ఈడూ ఎళ్ళేను. పెసిడెంటుగాడు అంత మాయ లంజకొడకండీ!"

"అలాంటప్పుడు వాణ్ని దించేసి మరోణ్ని ఎన్నుకొంవయ్యా"

"అలాగే అనుకున్నావండి, కాని డాట్రుబాబూ ఆకులాన్నకే పెసిడెంటు లంజకొడుక్కి ఆడి మూతులాన్నకే కక్కుర్తి లంజకొడుకులు కొంత మందున్నారండి. ఆళ్ళు కుక్కలకన్నా అద్దోన్నవండి - ముక్యంగా యూనియను జన్రలు సెక్రట్రీ, కమిటీ మెంబర్లూను. కమిటీ మొంబర్లల్లో ఇద్దరు పెసిడెంటుని తిట్టి యూనియన్నించి రాజీనామా సేస్సేరండి. మరి ఆలు రాజీనామా సేసేయడం సరిగా డబ్బులు అందకో, ఆడి మాయలు నచ్చకో మనకి తెల్దండి. కాని అప్పుడేనండి అన్నీ బియటకొచ్చినాయి. ఇదంతా రామన్‌గాడు నడిపిన నాటకవనీ, యమ్మడీగాడు అసలు గాడిద్దన లేదనీ, గాడిదలనక పోయినా యమ్మీ కాడ ఆడు లంచం కొట్టేసాడనీ.... మొత్తానికేటంటె మాలో మాకు తగాదాలూ, గ్రూపులూ వచ్చేసినాయండీ కమ్మోల్లంత ఒక పారిటి. రెడ్డీలంతా ఒక పారిటీ. బాపనోలంతా ఒక పారిటీ.... ఇలా కులాల పారిటీలండి— అందులో మళ్ళా క్రిష్ణాజిల్లా వోలంతా ఆలూ ఆలూ ఒకటండి.గోదావరిజిలా వోలంతా ఒకటండి. ఇశాకజిల్లా, సికాకుళంజిల్లా....ఇలా జిల్లా, జిల్లాకొక పారిటీలండి. మూడండి ఎలాగుండ్లో కొన్ని పారిటీలు ఎలక్సను కావాలంటే మరికొన్ని పారిటీలు పద్దు, వద్దు, కాడానికి ఈల్లేదంటు న్నాయి. అంసేత మాలోమావుం తిట్టుకోడాలూ, కొట్టుకోడాలూ మొదలయ్యాయంది. ఇదేమవనమొకొని మేనేజిమెంటు లంజ కొడకులు మమ్మల్ని ఎన్ని యిబ్బందులు పెట్టాలో అన్ని ఇబ్బందులు పెడుతున్నారండి. అప్పుడేనండి

[illegible] యాయస్సయి దిగింది మాపేణాల మీదికి. [illegible] పెనిడెంటుగాడి కాడకెళ్ళి - ఆడికి రెండు [illegible] ఏదో 'కచ్చించరా మాప్రెభో' అన్నాం. యా [illegible] మాటం మీద కనీసం 'స్టే' తీసుకు రమ్మన్నావు, 'ఓ తప్ప [illegible]' అన్నాడు మాయలోడు. కాని 'స్టే' తేవాలంటే డబ్బుతో పన [illegible] మరి డబ్బు ఏదీఅన్నాడు. ఎంత డబ్బు తిన్నా డబ్బా డబ్బా [illegible] ఎవవ లంజికొడకు. ఆలమ్మ ముందు డబ్బునికని ఆయెనక [illegible] కిన్నాది లాగుంది. అప్పుడు సమ్మెకి వసూలు సేసిన అయిదువేలు [illegible] నేనేవురా కొడకా అంటే ఆ సొమ్మంతా సమ్మెకే ఆయిపోనా [illegible] న్నాడు. అయితే లెక్కలు సూపించరా నాకొడకా అంటే చెక్రట్రీ [illegible] మంటున్నాడు సూడండి ఆడి గడుసుతనం.... చెక్రట్రీ నడిగితే లెక్కలు సూపించేదాక ఆగమంటున్నాడు. ఆర్నెల్లనుంచీ అలాగే అంటు న్నాడు కక్కుర్తి లంజికొడకు. మాపేరబ్బం అలాగుంది ఏం సేత్తాం అని నెత్తులు బాదుకొని - పాకిస్తాన్ మీద యుద్ధానికి అన్ని పారిటీలు దిగి కలిసి పనిసేసినట్టు మా కులాల పారిటీలు, జిల్లాల పారిటీలు ఏకవయ్యి ఒకొ క్కళ్ళకీ రెండేసి రూపాయలు చందా మళ్ళా ఇవ్వడానికీ, ఆడు కోర్టు [illegible] 'స్టే' తీసుకు రాడానికి నిర్ణయం సేసుకున్నావండి.... ఆ లంజి [illegible] గోతులో నున్న మమ్మల్ని మట్టేసి కప్పేయకుండా, పైకి లాగి [illegible] స్తాడనే నమ్మక తప్పదండీ. కాని, డాట్రుబాబూ ఇది సూశేరుగాదు. [illegible]...."

"ఎస్....ఆపరేషన్ ఈజ్ ఓవర్.... సింహాచలం (కంపౌండర్) కొండయ్యని బెడ్డు మీదకి తీసుకెళ్ళు .... ఆ మేరీ (తెల్లనర్సు)! మరో ఆపరేషన్ కేసు వుంది గదూ?.... పేషంటు రడీగా వున్నాడా?.... తీసు కురా. క్విక్... ఫర్వాలేదు -లే కొండయ్యా నడవగలవ్... సింహాచలం కతన్ని తీసుకెళ్ళు." అని డాక్టరు రామారావు చేతులు కడుక్కోడానికి బేసిన్ దగ్గరకెళ్ళి పోయేడు.

సడెన్‌గా కొండయ్య కళ్లు తెరుచుకొని దెప్పవేయడం మళ్ళి

పోయేయి. నిరాటంకంగా వాగుతున్న నోరు వాగుడు ఆపేసినా - నోరు మూత పడకుండా సాగిపోయి పెద్ద సున్నాలాగుండి పోయింది!

* * *

ఆ రాత్రి - ప్రతి రాత్రిలాగే.... ఆ పెద్ద హోటల్లో - ఎయిర్ కండిషన్ గదిలో డాక్టరు రామారావు, రామన్, ప్రెసిడెంటు, మరో ముగ్గురు పెద్ద ఆఫీసర్లు చుట్టూ కూర్చొని కంపీ ఆడుతున్నారు. వాళ్ళ మధ్య వికరకాల రూపాయిల నోట్లూ, కోడిగ్రుడ్లులూ, జీడిపప్పూ, మూడు బుడ్డలూ, ఆరు గ్లాసులూ వున్నాయి.

కొండయ్య సంగతి రామారావు అక్కడేమి చెప్పలేదు.

రామారావులో గొప్ప గుణం ఏవిటంటే - అదే .... ఎక్కడ విషయం అక్కడే మరిచిపోతాడు.